ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 12 | మార్చి | 2025 | పేజీలు: 7



## అదిలాబాదులో ట్రాఫిక్ సమస్యపై ఎస్పీ కలెక్టర్ ప్రత్యేక దృష్టి

2

# సైబర్ నేరాల
# భారీ కుట్ర భగ్నం

**పెద్ద ఎత్తున మొబైల్ ఫోన్లు సేకరించిన ఆరుగురిపై కేసు నమోదు**
**ఐదుగురు అంతరాష్ట్ర సైబర్ నేరస్తుల అరెస్ట్**
**2125 పాత మొబైల్ ఫోన్లు, 107 సిమ్ కార్డులు, ఐదు బీహార్ కి చెందిన బైక్స్, 600 మొబైల్ బ్యాటరీలు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** సైబర్ నేరాలకు పాల్పడాలని పన్నిన ఓ భారీ కుట్రను ఆదిలా బాద్ జిల్లా పోలీసులు భగ్నం చేశారు. సైబర్ నేరాలు చేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర పన్నిన ఐదుగురు అంతర్రాష్ట్ర సైబర్ నేరస్తులను అరెస్టు చేసి సైబర్ నేరాలు చేయడానికి పెద్ద ఎత్తున సేకరించిన మొబైల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2,125 పాత మొబైల్ ఫోన్లు ఒక 1007 సిమ్ కార్డులు 5 బీహార్ కి చెందిన బైకులు 600 మొబైల్ బ్యాటరీలు స్వాధీనం చేసుకొని సైబర్ నేరాల కుట్రను పోలీసులు భగ్నం చేశారు.సైబ ర్ నేరాలు చేయాలని పథకం వేసిన ఘరానా ముఠాను ఆది లాబాద్ రెండవ పట్టణ,సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశా రు. ఈ సందర్భంగా అదిలాబా ద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమా వేశం మందిరంలో మంగళ వారం జిల్లా ఎస్పీ అఖిల్ మహ జాన్ ఐపిఎస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వివ రాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రా నికి చెందిన ఆరుగురు నింది తులు ఒక ముఠాగా ఏర్పడి దే శవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడడానికి వేసుకున్న ప్లాన్ లో భాగంగా తభారక్ గ్యాంగ్ లీడర్ గా ఉంటూ మిగిలిన ఐ దుగురు నిందితులను బీహార్ రాష్ట్రం నుండి ఐదు బైకులతో పాటు తెలంగాణ రాష్ట్రానికి పంపి ద్విచక్ర వాహనాల లో తి రుగుతూ పాత మొబైల్ ఫోన్ లను తీసుకొని ప్లాస్టిక్ డబ్బా లను ఇస్తామంటూ తిరుగుతూ ఊర్లలో,

..మిగతా 2లో



## ప్రజా పంపిణీ పథకం
# పయనం ఎటువైపు?

**రేషన్ డీలర్లే అసలు సూత్రధారులా...?**
**బియ్యమా లేక డబ్బులా...?**
**కడుపు నింపాల్సిన పేదల పథకం ఎమౌతున్నట్టు..?**
**నిఘా పెంచాల్సిన సంబంధిత అధికారులు....!**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 11(ప్రజా జ్యోతి):** ప్రజా పంపిణీ వ్యవస్థ పథకం పయనం ఎటువైపు పయనిస్తోంది. పేదల కడుపు నింపాల్సిన ప్రభుత్వ సబ్సిడీ పథకం ఎవరి కడుపు నింపుతున్నట్టు. పేదల కడుపు నింపాల్సిన పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నది ఎవరు? రేషన్ డీలర్లే అసలు సూత్రదారుల అంటే అవుననే అనిపిస్తుంది.బియ్యామా లేక డబ్బులా అనే ధోరణిలో ప్రస్తుతం ప్రజా పంపిణీ వ్యవస్థ పథకం నడుస్తుంది.యదేచ్చగా రేషన్ దుకాణాల వద్దే బియ్యం అవసరం లేని లబ్ధిదారులకు పదో పరకో చెల్లించి ఎక్కువ మొత్తానికి నల్ల బజారుకు తరలిస్తున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడో మారుమూల గ్రామంలో ఈ అక్రమ దంద జరుగుతుంది అనుకుంటే పప్పులో కాలేసినట్టే.. సాక్షాత్తు జిల్లా కేంద్రాలలో, మండల కేంద్రాలలో జరుగుతుంది అనే గుసగుసలు.ఈ అక్రమ దందాకు ఇంతటి ధైర్యాన్ని ఇస్తున్నది ఎవరు అనే అనుమానాలున్నాయి. అక్కడక్కడ ఈ అక్రమ దందాపై నామ మాత్రపు కేసులు నమోదు అవుతున్న ఇంకా అక్రమార్కుల గుండెల్లో భయం మొదలు కావట్లేదని ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత అధికారులు పటిష్టమైన నిఘా పెంచి అక్రమ దందాకు అడ్డుకట్ట వేసి పేదల కడుపు నింపే పథకానికి అపవాదు రాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పెట్రోలింగ్, గస్తీ నిర్వహిస్తూ
# నేర నియంత్రణ చేపట్టాలి
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

2

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ను మరింత పటిష్టంగా నిర్వ హించాలి**
**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుదారుల పట్ల బాధ్యతగా వ్య వహరించాలి**
**కేసుల నమోదు, రికార్డుల నవీ కరణ సక్రమంగా నిర్వహించా మావల, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**





## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో
# పట్టుకు కాంగ్రెస్ కసరత్తు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులతో మంత్రి సీతక్క సమావేశం**
**కలిసికట్టుగా పార్టీ పటిష్టతకు కృషి చేద్దామని పిలుపు**
**హాజరైన ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ**

2



# మహిళలకు ఆటల పోటీల నిర్వహణ

**రామకృష్ణాపూర్, మార్చి 11(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని స్థానిక ఠాగూర్ స్టేడియం నందు క్యాతనపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ మహిళలకు పలు రకాల ఆటల పోటీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన మహిళామణులకు మున్సిపల్ కమిషనర్ జి రాజు బహుమతులను అందజేశారు. అనంతరం మహిళలను ఎస్సై లలిత శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, రెండవ ఎస్సై లలిత, డిప్యూటీ ఇంజనీర్ సుమతి, మందమర్రి యూపిహెచ్సి డాక్టర్ మానస, పట్టణ మహిళలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అదిలాబాదులో ట్రాఫిక్ సమస్యపై ఎస్పీ కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రో జురోజుకు పెరుగుతున్న ట్రా ఫి క్ సమస్యను పరిష్కరిం చేందు కు అదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పి లు ప్రత్యేక దృష్టి సారిం చారు. ఇందులో భాగంగా పట్టణంలోని ట్రాఫిక్ సమస్య దృష్ట్యా చిరు వ్యాపారులతో మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ అధ్యక్షతన ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ట్రాఫిక్ సమస్యను ని ర్మూలించడానికి సంబందించిన విషయాలను చర్చించారు. అం దులో భాగంగా ప్రత్యామ్నాయ మార్గాలనుకూడావివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డిఎస్పీ జీవన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజు, ఇతర అధికారులు, వీధి వ్యా పారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలింగ్, గస్తీ నిర్వహిస్తూ నేర నియంత్రణ చేపట్టాలి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** తరుచూ పెట్రోలింగ్, గస్తీ తిరు గుతూ నేరాలు నియంత్రించాలి ని, విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్య వస్థ ను మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుదారుల పట్ల బాధ్యత గా వ్యవహరించాల ని,కేసుల నమోదు రికార్డు ల నవీకరణ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మంగళ వారం ఆదిలాబాద్ జిల్లాలోని మావల, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆక స్మికంగా తనిఖీ చేశారు. మొద టగా జిల్లా ఎస్పీకి పూల మొ క్క అందజేసి స్వాగతం పలికి న రూరల్ సీఐ కే ఫణింధర్, మావల రెండవ ఎస్సై గౌతమ్, పోలీస్ స్టేషన్ పరిసరాలలో ఒ క మొక్క నాటి, పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భం గా రెండు పోలీస్ స్టేషన్ ల పరి సరాలను కేటాయించిన స్థలా న్ని సరిహద్దుగా ఉన్న పోలీస్ స్టేషన్ ల వివరాలను, పోలీస్ స్టేషన్ పరిధిని పూర్తి వివరాల ను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల ఫిర్యాదుదారుల పట్ల గౌరవం గా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చే యాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటిక ప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియం త్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ రౌడీ షీట్లను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. గ్రామ, గ్రామాన విలేజ్ పోలీస్ ఆ ఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని తెలి యజేశారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. స్టేషన్ ఆవరణలో ఉ న్న అనవసర వాహనాలకు సం బంధించిన తగు చర్యలను తీ సుకోవాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ గ్రామీణ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు ముజాహి ద్, గౌతమ్, పీర్ సింగ్ నాయక్, మావల, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# సైబర్ నేరాల భారీ కుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి...

పట్టణాలలో ఉన్న పా త మొబైల్ ఫోన్ లను, సిమ్ కార్డులు, బ్యాటరీలను సేకరించడం జరుగుతుందని వాటి లో లభ్యమైన సిమ్ కార్డుల ద్వారా, ఫోన్ల ద్వారా వివిధ రా ష్ట్రాలలోని ప్రజలకు బ్యాంక్ అధికారులు అంటూ ఫోన్లు చేసి వారిని సైబర్ నేరం బారిన పడేవిధంగా చేసి డబ్బులు సం పాదించే ఒక ముఠా పన్నిన కుట్రను భగ్నం చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భం గా వీరి వద్ద నుండి దాదాపు 2125 పాత మొబైల్ ఫోన్ ల ను, 107 సిమ్ కార్డులను వీరు ప్లాస్టిక్ డబ్బాలను అమ్మడానికి ట్రాయ్ లో అమర్చి ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను, వీరు వి నియోగించే ఐదు మొబైల్ ఫో న్లను, 600 మొబైల్ బ్యాటరీల ను వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకొని ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు ముఖ్యంగా వీరు ఇదివరకే కర్ణా టక రాష్ట్రం నుంచి దాదాపు ప ది నుండి 12 వేల వరకు మొబై ల్ ఫోన్లను సేకరించి వాటి ద్వా రా వివిధ సైబర్ నేరాలకు పాల్పడ్డారని జిల్లా ఎస్పీ తెలి పారు. వీరి కుట్ర విధానంప్రజల నుండి సేకరించిన మొబైల్ ఫో న్లను వాటి సిమ్ కార్డులను వా డి అమాయక ప్రజలను మో సం చేసి ఈ ముఠా సభ్యులు పోలీసులకు చిక్కకుండా వుం డాలనే దురుద్దేశంతో పక్క ఒక గ్యాంగ్ గా ఏర్పడి ఈ కుట్రల ను పాల్పడడం, అదేవిధంగా ఈ మొబైల్ ఫోన్లో సిమ్ కార్డు లు అమాయక ప్రజల పేరుపై ఉండడంతో తమపై అనుమా నం రాదు అని,సులువుగా చట్టం నుంచి తప్పించుకోవాల నే దురుద్దేశంతో ఇలాంటి నేరా లు చేస్తారని తెలిపారు. దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున సైబర్ నేరాలకు పాల్పడాలనే ఉద్దేశం తో మంగళవారం అరెస్టు అ యిన ఐదుగురు నేరస్తులు పెద్ద ఎత్తున సెల్ ఫోన్లు, సిమ్ కార్డు లు సేకరించి బీహార్ కు తీసుకె ళ్లి వారి బాస్, గ్యాంగ్ లీడర్ తభరక్ కు అప్పగిస్తారు అని అన్నారు. సేకరించిన ఈ సెల్ ఫోన్లు, సిమ్ కార్డుల ద్వారా గ్యాంగ్ లీడర్ తభరక్ అతని అనుచరులు దేశవ్యాప్తంగా ఉ న్న ప్రజలకు బ్యాంకు అధికారులమని నమ్మించి లేదా ఉద్యో గాలు ఇప్పిస్తామని, లాటరీ గె లిచారని, ఫోన్ చేస్తూ వివిధ రకాలుగా నమ్మిస్తూ మోసం చే స్తూ ఓటిపి తెలుసుకొని అమా యక ప్రజల యొక్క బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులను మ ళ్లించుకోవడం జరుగుతుందని అన్నారు. మంగళ వారం స్వా ధీనం చేసుకున్న ఫోన్ల ద్వారా ఎంతో మంది అమాయక ప్రజ లను మోసగించాలని కుట్రప న్న డం జరిగిందని అన్నారు. బీహార్ రాష్ట్రం లో ని కాతిర్ జిల్లా డాలన్ గ్రామానికి చెందిన తబరక్ గ్యాంగ్ లీడర్ బీహార్ లో అజ్ఞాతంలో ఉన్నారని, అదే బిహార్ కు చెందిన ఆయ న అనుచరులు ఐదుగురు ఆదిలాబాద్ జిల్లాలో సంచరి స్తూ సెల్ఫోన్ లను సేకరిస్తున్నా రని ఆయన పేర్కొన్నారు. జి ల్లాలో సెల్ఫోన్లో సేకరిస్తూ గ్యాం గ్ లీడర్ కు చేరవేస్తున్న ముఠా సభ్యులు మహమ్మద్ మేరాజ్ ఉల్, మెహబూబ్ అలాం, మ హమ్మద్ జమాల్, ఎండి ఉజి ర్, అబ్దుల్లాలను అరెస్ట్ చేసిన ట్లు ఎస్పీ వివరించారు. ఆ మూఠ గ్యాంగ్ లీడర్ ను కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్పీ చెప్పారు. ఈ సైబర్ నేరాలకు సంబంధించిన మరికొన్ని వివ రాల కోసం వారిని మరింత వి చారిస్తున్నట్లు పేర్కొన్నారు. సైబర్ నేరస్తుల ఈ కుట్రను చా కచక్యంగా కనుక్కొని వారిని అ రెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ డిఎస్పి హాసిబుల్లా, ఆదిలాబాద్ డి ఎస్ పి ఎల్ జీవన్ రెడ్డి, టు టౌ న్ ఇన్స్ పెక్టర్ సిఎచ్ కరుణా క ర్ రావు, సిసిఎస్ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బందిని ఎస్పీ అ భినందించారు.

# రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

## ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు.. కలెక్టర్ అభిలాష అభినవ్

**కడెం,మార్చి 11 (ప్రజా జ్యోతి):** వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం కడెం మండలం లోని కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు, సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్,తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో

# పట్టుకు కాంగ్రెస్ కసరత్తు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులతో మంత్రి సీతక్క సమావేశం

### కలిసికట్టుగా పార్టీ పటిష్టతకు కృషి చేద్దామని పిలుపు

### హాజరైన ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రోజురోజుకు తగ్గిపోతున్న గ్రాఫ్ ను పెంచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోం ది. రోజురోజుకు పట్టు కోల్పోవ డం పట్ల ఆ కాంగ్రెస్ పార్టీ నేత లు నెమరు వేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తున్న కొలది జిల్లాలో పార్టీ ప్రాబల్యం తగ్గడం పట్ల ఆ పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ఘోర పరాజ యాన్ని చవిచూసిన ఆ పార్టీ మరింత పట్టు కోసం కార్యాచ రణను రూపొందిస్తుంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలనే క్రమంలోనే ముందుకు సాగుతోంది. ఇందు లో భాగంగా తాజాగా హైదరా బాద్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల కు ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చే యటానికి కలిసికట్టుగా పనిచే ద్దామని మంత్రి సీతక్క అన్నా రు. హైదరాబాద్ లోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయం లో ఉమ్మడి జిల్లా నాయకుల తో జరిగిన సమీక్షా సమావేశం లో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పా ల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరి స్తూ,పార్టీ బలోపేతానికి కార్యక ర్త నుంచి నాయకుల వరకు కృ షి చేయాలని కోరారు. పార్టీ జెండా పట్టుకున్న నాయకుల కు, కార్యకర్తలకు న్యాయం చే స్తామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలి పించుకోవడానికి ఇప్పటి నుం చే ముందు చూపుతో వెళ్తున్నా మని, ప్రభుత్వ పథకాలను గ్రా మస్థాయిలో తీసుకువెళ్తున్నా మని సుగుణక్క తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కుమురంభీమ్ డీసీసీ అధ్యక్షు డు విశ్వ ప్రసాద్ రావు,పార్టీ నాయకులు వేణుగోపాలచారి, సత్తు మల్లేష్ తదితరులు పా ల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో అంతర్జాతీయ ప్లంబర్ దినోత్సవం

## భారీ బైక్ ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ ప్లంబర్ దినోత్స వం అదిలాబాద్ జిల్లా కేంద్రం లో మంగళవారం ప్లంబర్ కార్మి కులు ఘనంగా జరుపు కున్నా రు. ఈ సందర్భంగా అదిలాబా ద్ జిల్లా భవన నిర్మాణ ప్లంబర్ యూనియన్(ఐఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్ట ణంలో నికార్యాలయం, కొము రం భీం భవన్ నుండి అంబేద్క ర్ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వ హించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తరం అంబేద్కర్ చౌక్ నుండి అశోక్ రోడ్డు మీదుగా వినాయ క్ చౌక్ నుండి కొమురం భీమ్ భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐఫ్ టియు జిల్లా ప్రధాన కార్య దర్శి బి వెంకటనారాయణ, ప్లంబర్ యూనియన్ జిల్లా అ ధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్, దేవిదాస్ లు మాట్లాడుతూ ఈ రోజు అంతర్జాతీయ ప్లంబర్ ది నోత్సవం సందర్భంగా ప్లంబర్ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భవన నిర్మాణ రంగంలో ప్లంబర్ కార్మికుల పా త్ర చాలా కీలక మైనదని, ప్రభు త్వాలు ప్లంబర్లను గుర్తించా లని, ప్లంబర్ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని డి మాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వా రా ఇస్తున్న కానుకలను రెట్టిం పు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాల ని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, 55 సంవ త్సరాలు నిండిన భవన నిర్మా ణ కార్మికులకు పదివేల రూపా యల పెన్షన్ ఇవ్వాలని, సంక్షే మ బోర్డు ని ప్రభుత్వమే నిర్వ హించాలని, ప్రైవేట్ కంపెనీల కు ఇవ్వాలనే ఆలోచనలు విర మించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లం బర్ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షులు ఎండి అఖిల్, కోశాధి కారి అబ్దుల్ గఫూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్కశేషారావు, నా యకులు ఎండి కైసర్, ఉల్గ రా జ్, జనార్ధన్, రాజు, లక్ష్మణ్ అ జీం తదితరులు పాల్గొన్నారు.



## బాసరలో ధర్మ వీర సంబాజీ మహారాజ్‌కు శ్రద్ధాంజలి



**బాసర మార్చి 11 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర చత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద శ్రీ ధర్మవీర సంభాజీ మహారాజ్ బలిదాన్ దివస్ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించారు. బాసర గ్రామస్తులు ఈ సందర్భంగా బాసర మరాఠా సంఘం అధ్యక్షుడు మారుతి పటేల్ ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కొడుకు శంభాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని ఒకరోజు ఔరంగజేబు కుట్ర చేసి శంభాజీని బంధించి ఇస్లాం మతంలోకి మారితే విడిచి పెడుతానని.కానీ తన కంఠంలో ప్రాణం ఉండగా మతం మారనంటూ శివుణ్ని కీర్తించాడని పలువురు కొనియాడారు.శంభాజీని నలభై రోజులపాటు జైల్లో ఉంచి చిత్రహింసలు పెట్టి కనుగుడ్లు,గోళ్లు పీకారు. బతికుండగానే చర్మాన్ని వలిచారు.ఏం చేసినా మతంమారనని తేల్చిచెప్పారు. హిందూ ధర్మం కోసం పోరాడి ఎన్ని చిత్ర హింసలు చేసిన మతం మారకుండా చివరికి తన ప్రాణాలను సైతం అర్పించిన శంభాజీ మహారాజ్ ప్రతి ఒక్క హిందువుకు ఆదర్శమని ధర్మవీర్ సర్జ్ ఛత్రపతీ శంభాజి మహారాజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు.

## ధర్మపురికి ప్రత్యేక బస్సులు

### డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి



**నిర్మల్ టౌన్ మార్చి,11(ప్రజాజ్యోతి)** ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి నిర్మల్ బస్టాండ్ నుండి బుధవారం నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. కామదహనం,స్వామి వారి కళ్యాణం ను దృష్టిలో పెట్టుకొని ప్రయా ణికుల సౌకర్యార్థం బస్సులు నడుపుతున్నామని ప్రయాణికులు స్వామి వారి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని తను సూచించారు.ఈ బస్సులలో మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం వర్తిస్తుందని దీనిని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ పేర్కొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



**నార్నూర్ మార్చ్ 11(ప్రజా జ్యోతి)** గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని పశు సంవర్ధక శాఖ డాక్టర్ వంశి కిరణ్ కోరారు.అనంతరం ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ మాట్లాడుతు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంద్రవెలి వారి సౌజన్యంతో మంగళవారం నార్నూర్ మండలంలోని మానకపూర్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ సహకారంతో పశు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జబ్బవాపు, చిటుక వ్యాధి నివారణ టీకాలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలోమార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ సాయం మరాతి, డైరెక్టర్ జాదవ్ కైలాష్,పశు వైద్య సిబంది మైలారం ప్రభాకర్,మరియు గ్రామస్తులు వున్నారు.



## సీఎం ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలభిషేకం

**బెల్లంపల్లి, మార్చి 11(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలకు 200 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఐ



## ప్రభుత్వ పథకాల అమలుపై ఒత్తిడి తెస్తాం

### అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హా మీలు అమలు చేసేలా ప్రభు త్వం పై ఒత్తిడి తెస్తామని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నియోజక వర్గానికి 3500 ఇళ్ల కట్టిస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచినా ఒక్క ఇల్లుకు పునాది పడలేద ని ఆయన అన్నారు. ఏ గ్రామంలో ఎవరికి మంజూరు చేశారనేది కూడా తెలియ దన్నారు. ఆరు గ్యారంటీ అమలుపై శాసన సభలో ఎండగడ తామని ఎమ్మె ల్యే అన్నారు. రాష్ట్ర సమస్యల పై ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీని కలిస్తే రాష్ట్ర వా టా చెల్లించకపోవడం వల్ల అ మలు కానీ కేంద్ర పథకాలపై స మీక్షించుకోవాలని సూచించార ని ఆయన అన్నారు. గత బడ్జె ట్ లో కేటాయించిన నిధులను సైతం ఇవ్వకపోవడంతో అనేక పథకాల అసంపూర్తిగా మిగిలి పోయాయని ఆయన అన్నా రు. వచ్చే బడ్జెట్ లో పథకాల వారిగా నిధులు కేటాయించి అమలు అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు ఆకుల ప్రవీణ్, జోగు రవి, ర త్నాకర్ రెడ్డి, లాలా మున్నా, భీమ్సెన్ రెడ్డి, ముకుంద రావు, సతీష్ తదితరులు ఉన్నారు.

## విజేత అక్షయ్‌కు సన్మానం





**మందమర్రి, మార్చి 11 (ప్రజాజ్యోతి):** మందమర్రి తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నస్పూర్ కేంద్రంగా ఆదివారం బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి సుమారు వంద మందికి పైగా పోటీలో పాల్గొనగా మందమర్రి పట్టణానికి చెందిన అక్షయ్ 70 వెయిట్ విభాగంలో మొదటి బహుమతి సాధించారు. కాగా పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అక్షయ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద తిరుమలరెడ్డి, రాయబారపు కిరణ్, బియ్యపు రవికిరణ్ యాదవ్, సురేందర్, అన్వేష్, పసునూరి రాము, మణిదీప్, చింటు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం నిరంతర కృషి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి, పేదలకు మేలు చేకురేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటుం దని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళ వారం ఇంద్రవెల్లి మండల కేం ద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కుల ను పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు క ళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం ఆర్థికంగా ఎంతో తో డ్పాటును అందిస్తుందన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న త రుణంలో అధికారులు నీటి సమస్య ఉన్న గ్రామాలను గు ర్తించి, నీటి సమస్యలు తలెత్త కుండా ముందు జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొ న్నారు.

## రాబోయే బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు కేటాయించాలి

### రైతు స్వరాజ్య వేదిక జిల్లా అ ధ్యక్షుడు సంగెపు బొర్రన్న



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** రానున్న బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ని స్తూ లక్ష కోట్ల రూపాయల బ డ్జెట్ ని కేటాయించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షు లు సంగెపు బొర్రన్న ఒక ప్రకట న లో డిమాండ్ చేశారు. గత సంవత్సరం తో పోల్చుకుంటే ఈ ఏడాది వ్యవసాయం చేసే రైతులు నానా అవస్థలు పడు తున్నారని, రైతులు పండించి న పంటకి మార్కెట్ లో సరైన మద్దతు ధర అందక పోవడం తో, మరి ముఖ్యంగా కౌలు రై తులు పండించిన పంటని ప్రై వేట్ వ్యాపారస్తులకు అతి త క్కువ ధరకి అమ్ముకున్న దృ శ్యం కనిపించిందని పేర్కొన్నా రు. రైతులకి పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ కాకపోవడం తో రైతులు వివిధ బ్యాంక్ లా ద్వారా అప్పు తీసుకోకుండా ప్రైవేట్ వడ్డీ వ్యాపా రస్తులని ఆశ్ర యిస్తున్నారని అన్నారు. రైతులకి పంట పెట్టుబడి ఆర్థిక సహాయం కింది రైతు భరోసా ని ధులను మూడు ఎకరాల వరకు మాత్రమే నిధులు విడు దల చేసిన సందర్భం ఉందని అన్నారు. ఇంకా చాలా మంది రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులని విడుదల చేసి రైతుకి వెన్నుదన్నుగా ఉండవ లసిన అవసరం ఉందని అన్నా రు. రైతుకి ఆర్థిక భద్రత కల్పిం చడానికి ఈ ఖరీఫ్ నుండి (పం టల భీమా) ఫసల్ భీమా పథ కాన్ని అమలు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. గ త 2020 నుండి రైతులు పం డించిన పంట పూర్తిగా అకాల వర్షాలతో నష్టపోయినా పరిస్థి తి ఉందని పేర్కొన్నారు. రైతు లు చెల్లించాల్సిన భీమా ప్రీమి యం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిం చాలని కోరారు. భూమిలేని రై తు కూలీలకు ప్రతి ఏడాదికి 12,000 రూపాయలు అంది స్తామని చెప్పి ఇంతవరకు ఇ వ్వ లేని పరిస్థితి దాపురించి దని, అదేవిదంగా రాష్ట్రంలో రై తు ఆత్మహత్యలు ఇంకా కొన సాగుతూనే ఉన్నాయని అన్నా రు. రైతు ఆత్మహత్యలు జరుగ కుండా వ్యవసాయశాఖ, రెవె న్యూ యంత్రాంగం ద్వారా అవ గాహనా సదస్సులు నిర్వహిం చాలని, ప్రస్తుతం నకిలీ విత్తనా ల బెడద ఇప్పుడే ప్రారంభం అయ్యిందని, ఈ నకిలీ విత్తనా లని అరికట్టెందుకు టాస్క్ ఫో ర్స్, విజిలెన్స్ అధి కారులచే ఒ క కమిటీని వేసి పర్యవేక్షన జరి పించే విదంగా చూడవలసిన అవసరం ఉందని అన్నారు. రై తులకి ఎలాంటి సమస్య రా కుండా ఉండేందుకు నాణ్యమై న విత్తనాలు రైతులకి అందిం చే దిశగా చూడవలసిన అవస రం ఉందని, బొర్రన్న ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఉద్యాన పంటల సాగుకై ప్రోత్సహిం చా లని, ఆయిల్ ఫామ్ సాగు చేసే లా ప్రోత్సహించవలసిన అవ సరం ఉందని అన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్11 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిష్కారంపై పంచాయతీ, మున్సిపల్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31వ తేదీలోపు పూర్తి ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 46వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే అధికారులకు దరఖాస్తుల పరిష్కారం పై అవగాహన, శిక్షణలు అందించడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎల్ ఆర్ ఎస్ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, లోకల్ టీవీ ఛానల్ లలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో టాం టాం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారం పై రోజువారి రిపోర్టులను అందజేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన జరిగి, ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాము



### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్11 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కడెం మండలం కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

### ఆదిలాబాద్ జిల్లా బిజెపిఅధ్య క్షులు పతంగే బ్రహ్మానంద్





**ఇచ్చోడ రూరల్, మార్చి 11, (ప్రజా జ్యోతి)** ఆశ్రమ బాలికల పాఠశాల ఇ చ్చోడ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లాలి త్య ఆదివారం రాత్రి అనుమా నాస్పదంగా మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్య క్షులు పతంగే బ్రహ్మానంద్ మం గళవారం ఆ పాఠశాల ను సం దర్శించి పరిశీలించారు. విద్యా ర్థినీలను, పాఠశాల సిబ్బంది ని బాలిక మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎటు వెళ్లిపో తుందని, విద్యార్థులపై చిత్తశు ద్ధి లేదని, విద్యార్థి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకు న్నారు. రాత్రివేళ వార్డెన్, ప్రధా నోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల నే ఒక నిండు ప్రాణం పోయింద ని, దీనిపై ఉన్నత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అ ని ఆగ్రహం వ్యక్తం చేశారు. వి ద్యార్థుల మౌలిక వసతుల గు రించి తెలుసుకొని విద్యార్థుల తో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహ ణలో నిర్లక్ష్యం వహిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాల ని, లేనియెడలరాష్ట్రప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదు ర్కొం టుందని హెచ్చరించారు. ఆయ న తోపాటు ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అస్తక్ సుభాష్, రై ల్వే బోర్డ్ సభ్యులు గణేష్ పటే ల్, మండలాధ్యక్షులు తహరే రమేష్, కేంద్రే శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

### 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన ఈ డబ్లు ఐ డి సి ఏఈ



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ అవినీతి తిమింగలం ఏసిబి వ న్నిన వలకు చిక్కింది. ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలో ఏసీబీ అ ధికారులు మంగళవారం విద్యా అండ్ సంక్షేమ, మౌలిక సదు పాయాల అభివృద్ధి సంస్థ కా ర్యాలయంలో దాడులు నిర్వ హించారు. ఓ బాధితుడు ఇ చ్చిన ఫిర్యాదు మేరకు దాడి నిర్వహించగా ఆ సంస్థ డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూ 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబ డ్డారు. మంగళవారం సాయం త్రం దాదాపు నాలుగున్నర గం టల సమయంలో ఆదిలాబాద్ లోని విద్యా, సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఈ డబ్లు ఐ డి సి) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిన్నం వార్ శంకర్ మైనారిటీ రెసిడెన్షి యల్ స్కూల్ (బాలికల) నిర్మా ణ స్థలంలో 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారు లకు పట్టుబడ్డారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీ ర్ జిన్నంవార్ శంకర్ ను అరెస్టు చేసి కరీంనగర్ లోని ఎస్పీ ఈ, ఏసి బి కేసుల ప్రత్యేక న్యాయ మూర్తి ముందు హాజరు పరు స్తున్నట్లు తెలిపారు. కేసు ద ర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# క్రీడలు మహిళల మానసిక స్థైర్యాన్ని పెంచే గొప్ప సాధనాలు

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్11 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కేంద్ర సమీపంలోని కొండాపూర్లో గల నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహిళల ప్రత్యేక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచే గొప్ప సాధనంగా నిలుస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. విజయం సాధించినవారు విజయాన్ని మరింత ప్రేరణగా తీసుకుని ముందుకు సాగాలని, అలాగే ఇతర క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నారన్నారు. మహిళల క్రీడా ప్రోత్సాహానికి జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళ ఉద్యోగులు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారునికి ప్రొసీడింగ్స్ కాపీ అందజేత



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** అక్రమ లేఔట్లను క్రమబద్ధీక రించేందుకు ప్రభుత్వమిచ్చిన గడువును వినియోగించు కు నేందుకు వ్యాపారులు ముందు కు వస్తున్నారు. ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసుకుని ప్రభుత్వం క్రమబద్ధీకరణకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. 25% రాయితీతో ప్రభుత్వం క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చింది. ఈనెల చివరి వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడంతో లబ్ధిదారులు ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాల యం లో ఎల్ ఆర్ ఎస్ దరఖా స్తుదారునికి ప్రొసీడింగ్స్ కాపీ అందజేశారు.25% రాయితీ తో ప్రభుత్వ%శీ% ఇచ్చిన ఈ సదవకా శాన్ని వినియోగించుకోవడం జరిగిందనీ, మిగితా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 31 తేది లోగా రుసుము చెల్లిం చి ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# గొడ్డలితో మహిళపై దాడి

## నిందితుని రిమాండుకు తరలింపు




**మందమర్రి, మార్చి 11 (ప్రజాజ్యోతి):** మందమర్రి లోని అంగడి బజార్ ఏరియాలో మద్యం మత్తులో త్రాగడానికి నీళ్ళు ఇవ్వలేదనే సాకుతో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడి రాంబాయి అనే మహిళపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది.సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పాత సీఎస్సీ రోడ్డులో నివాసమున్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు.అప్పటి నుండి ఆర్కే-5 ఏరియా నస్పూర్ కాలనీకి కుటుంబంతో సహా వెళ్లి అక్కడే ఉంటున్నాడు.నాలుగు రోజుల క్రితం పాత సిఎస్పీ రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చాడు, వచ్చి ఇక్కడే మద్యం సేవిస్తూ ఉంటున్నాడు. సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో అతిగా మద్యం సేవించి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి నీళ్ళు కావాలని అడిగాడు. రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీళ్ళు ఇవ్వగా తాగివెళ్లిపోయాడు.మళ్లీ కొద్ది సేపటికి వచ్చి మళ్ళీ కావాలని అడిగగా రాంబాయి నీళ్ళు లేవని సమాధానం చెబుతూ ఖాళీ బిందెను చూపించింది. మీరు కావాలనే తాగేందుకు నీళ్ళు ఇవ్వడం లేదని బయటకు వెళ్లి గొడ్డలి తీసుకుని వచ్చి దాడి చేశాడు. ఇంట్లో ఉన్న రవికుమార్ బయటకు వచ్చే లోపల కుమార్ పరారయ్యాడు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి రాంబాయిని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి కి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ తరలించారు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తుండగా మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద పారిపోవడానికి సిద్ధంగా ఉన్న కుమార్ ని అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించినట్లు మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

## ఎమ్మెల్యేకి ఎస్ఎఫ్ఐ వినతి



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో ప్ర భుత్వం విద్యారంగానికి 30 శా తం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర క మిటీ పిలుపు లో భాగంగా రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగా నికి 30%నిధులు కేటాయించా లి అని ఎస్ ఎఫ్ ఐ అదిలాబా ద్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ కి వినతిపత్రం మంగ ళవారం అందజేశారు. అనంత రం జిల్లా కోకన్వీర్స్ కొట్నాక్ సక్కు, గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చే యబోయే బడ్జెట్ లో విద్యారం గానికి 30% నిధులు కేటాయిం చాలని, రాష్ట్ర వ్యాప్తంగా పెం డింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్స రం దాటిపోయిన ఇంకా విద్యా శాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గు చేటు అన్నారు. విద్యార్థులకి నాణ్యమైన విద్య ను అందించటం లో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెం ట్ బకాయిలను విడుదల చే యకుండా విద్యార్థుల జీవితా లతో చెలగాటం ఆడుతుందని అన్నారు. విద్యార్థులకిఅండగా ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘం ఎ ప్పుడు ఉంటుంది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గణే ష్, తిరుపతి, సాయి తదితరు లు పాల్గొన్నారు.

# ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు చోరీ



**కడెం,మార్చి 11 (ప్రజా జ్యోతి):** మండలంలోని సారంగాపూర్ గ్రామానికి చెందిన వంగ గౌతమి అనే మహిళ ఇంట్లో గత రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు.గౌతమి భర్త సుధాకర్,గల్ఫ్ దేశం వెళ్లడంతో తన యరాలు బంధువు ఇంట్లో రోజు మాదిరి పడుకునేందుకు రాత్రి 9 గంటల ప్రాంతంలో వెళ్లగా,ఉదయం లేచి చూసేసరికి ఇంటి తాళాలు, బీరువా పగలగొట్టి, ఇంట్లో ఉన్న 2 తులాల బంగారం,5 తులాల వెండి గొలుసులను దొంగలు ఎత్తుకెళ్లారు. కడెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే ఘటన స్థలానికి ఇంచార్జ్ ఎస్సై శంకర్ చేరుకొని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం ద్వారా విచారణ చేపట్టారు.





## ఆలయానికి రూ.1,01,116 విరాళం

### అందించిన గౌరవ శ్రీదేవి శ్రీహరి రావు దంపతులు

**మామడ మార్చ్ 10 ( ప్రజా జ్యోతి)** మామడ మండలం పొన్కల్ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సుదర్శన చక్ర సహిత రాజగోపుర కలశ ప్రతిష్టాపన వేడుకలకు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 1,01,116 లక్షలు విరాళం అందించారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లింగన్న ,ఏనుగు లింగారెడ్డి ,సామ వికాస్ రెడ్డి, బాపయ్య ,ప్రతాప్ రెడ్డి ,ఏనుగు లింగ రెడ్డి సల్కం శేఖర్ ,రెడ్డి నర్సారెడ్డి ,ఉమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ బూమేష్,కర్ణాకర్ రెడ్డి, కిరణ్, కట్కం సుదర్శన్ , డీలర్ మౌలానా, సైకే సదానంద్, తదితరులు ఉన్నారు.

## వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాము

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్11 ,(ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కడెం మండలం కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ పథకాలను ఈ నెల 29లోపు కష్టపడి లక్ష్యాన్ని సాధించాలి





### పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 11, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలో ని స్వయం సహాయక సంఘంలో ఉన్న పేదలు, నిరుపేద మహిళ ల సంఘాల సభ్యుల అభివృద్ధి కోసం గ్రామీణ పేదరిక నిర్మూల న సంస్థ అమలు చేస్తున్న పథ కాలను ఈనెల 29 లోపు ప్రతి మండలాలలోని సీసీలు,వివో ఏలు, ఏపీఎంలు కష్టపడి పని చేసి ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి గా నెరవేర్చాలని ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ కోరారు. మంగళవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీ సీలో మానవ అక్రమ రవాణా పై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా అయ న ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఆదిలాబా ద్ జిల్లా బ్యాంకు లింకేజ్ ఆర్జివి కా రిజిస్ట్రేషన్ లో న్ బీమా, ప్రమాద బీమా, ఓటీఎస్ సంఘాలు రికవరీలో ఎన్పీఏ రు ణాల వసూలు, స్త్రీనిది, పేర్క పోయిన మొండి బకాయిల వసూలు చేయడంలో జిల్లా చాలా వెనుకబడి ఉందని, మండలాల వారీగా ఉన్న సమ స్యలను సీసీలను అడిగి తెలు సుకున్నారు. ప్రతి ఒక్క సీసీ వివోఏ, ఏపీఎం ఇష్టపడి కష్టపడి పనిచేస్తే సాధ్యపడింది ఏదీఉం డదని, ప్రతి ఒక్కరూ తమ లక్ష్యసాధన కోసం పనిచేయా లని అప్పుడే పేదల్లో నిరుపేద లలో మంచి గుర్తింపు వస్తుంద ని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలు లోపు ఉన్న మ హిళలతో కొత్త సంఘాలు ఏ ర్పాటు చేయడానికి అవకాశం కల్పించిందని ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో స్వయం శాఖ సంఘాలకు వివరించాలని, సంఘం బయట ఉన్న ప్రతి ఒ క్క మహిళను సంఘంలో చే ర్పించి వారికి ఆర్థిక భరోసా క ల్పించాలని కోరారు. పనిచేసే ఉద్యోగులకు తన వంతు సహా య సహకారాలు అందిస్తానని, పెండింగ్ లో ఉన్న ఇంక్రిమెంట్స్ కోసం ప్రత్యేకంగా మేడంతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తా నని, ఉద్యోగులకు హామీ ఇ చ్చారు. ప్రతి ఒక్క ఉద్యోగి ప్ర తి నెల ఎవరి లక్ష్యం మేరకు వారు పనిచేసే వారి యొక్క పనితనాన్ని మెరుగుపరుచు కోవాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డి ఆర్ డి ఓ బిట్ల గంగన్న డిపి ఎంస్ ఏ శోభారాణి, బి శోభా రాణి, హేమలత, నరేందర్, సురుకుంటి వకుల, స్టినిది ఆర్ఎం పూర్ణచందర్, 17 మం డలాల ఏపీఎంలో సీసీలు తది తరులు పాల్గొన్నారు.





# కన్నుల పండుగ శ్రీనివాస కళ్యాణం

### గోవింద నామస్మరణతో పులకరించిన బైంసా పట్టణం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్11 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో అత్యంత ప్రశస్థి కలిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 19వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం అత్యంత కన్నుల పండుగగా జరిగింది. ఉదయం ఆరాధన అనంతరం ఉత్సవమూర్తులను ఆలయ మాడవీధులలో వేదమంత్రాలతో ఊరేగించారు నేత్రపర్వంగా కొనసాగిన ఈ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీ పాంచరాత్ర ఆగమ పద్ధతిలో అర్చక స్వాములు శ్రీనివాస కళ్యాణం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు లోకాచార ప్రకారంగానే స్వామి తరఫున కొందరు భక్తులు అమ్మవారి తరఫున మరికొందరు భక్తులు నిలుచొని ఎదుర్కోల ఉత్సవాన్ని విశేషంగా జరిపించారు ఈ ఉత్సవ ప్రాముఖ్యతను పాంచరాత్ర ఆగమ పండితులైన శ్రీమాన్ చక్రవర్తుల సుదన్వాచార్యులు భక్తులకు వివరించారు. కల్యాణానికి ముందుగా విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనాన్ని జరిపించారు లోక కళ్యాణం కోసం నిర్వహించే భగవత్ కళ్యాణ వైభవాన్ని వివరిస్తూ స్వామి అమ్మవార్ల ప్రవరలను అత్యంత మనోహరంగా వివరించారు ,ఈ కళ్యాణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పటేల్ రామ్ రావ్ తో పాటు పలు నాయకులు హాజరైనారు ,ఈ కళ్యాణ క్రతువులో మాల మార్పిడి కార్యక్రమంలో భాగంగా వేద పండితులు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# గ్రూప్ 2 ఫలితాల్లో బజార్హత్నూర్ మండల వాసుల ప్రతిభ

### స్టేట్ 15వ ర్యాంక్ మరొకరు 51వ ర్యాంకులు సొంతం

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 11** గ్రూప్ 2 ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ వాసులు సత్తా చాటారు ఒకరు స్టేట్ 15వ ర్యాంకు మరొకరు 51వ ర్యాంకు సాధించారు బజార్హత్నూర్ మండలంలోని కోలారి గ్రామానికి చెందిన బుద్దేవార్ నరసింహులు,రాధా దంపతుల కుమారుడు బుద్దేవార్ ముఖేష్ 418 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ సాధించాడు, ముఖేష్ తల్లిదండ్రులు సంతోషంతో ఆస్వాదిస్తున్నారు, మరియు మరొకరు బజార్హత్నూర్ గ్రామానికి చెందిన బిట్లింగ్ లక్ష్మణ్, నీల దంపతుల కుమారుడు బిట్లింగ్ ఉదయ్, చదివే నా లోకం చదువే నా సర్వం కష్టపడి చదివి తల్లిదండ్రుల దీవెనలతో, చదువుల అమ్మ సరస్వతి దీవెనలతో 404 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 51వ ర్యాంకు సాధించి తమ ప్రతిభ కనబరిచారు, బిట్లింగ్ ఉదయ్ ఇప్పటికే పంచాయితీ కార్యదర్శి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, వీఆర్వో, గ్రూప్ 4 సింగారేణి, (ఎస్ సి సి ఎల్) ఉద్యోగాలు పొందాడు తాజాగా గ్రూప్ 2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు, బిట్లింగ్ ఉదయ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



